Portal Updates:
www.sakshieducation.com
➔ SSC CGL Exam 2017 Tier-I Online Practice Tests Updated
➔ CRPF SI, ASI, Constable Written Exam Admit Card
➔ All-Course MTech Programme at IIT-Hyderabad

Sakshi Vidya Online Edition www..sakshieducation.com/Vidya.aspx Send your Feedback to..sakshieducation@gmail.com

# 'జై జగత్' అనే నినాదం ఇచ్చిన వారెవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల.






## మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో భగత్‌సింగ్ స్థాపించిన సంస్థ ఏది?
1) ఫార్వర్డ్ బ్లాక్
2) అభినవభారత సమితి
3) నవజవాన్ భారత సభ
4) అనుశీలన్ సమితి

2. రైత్వారీ విధానాన్ని అలెగ్జాండర్ రీడ్, థామస్ మన్రోలు బారామహల్ (మద్రాస్ రాష్ట్రం)లో ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
1) 1792 2) 1802
3) 1804 4) 1807

3. భారత్‌లో ప్రచురితమైన 'బెంగాల్ గెజిట్' (1780) పత్రికకు మరోపేరు?
1) ది కలకత్తా గెజిట్
2) ది బెంగాల్ జర్నల్
3) కలకత్తా ఎమ్యూజ్‌మెంట్
4) కలకత్తా జనరల్ అడ్వర్టయిజర్

4. 1937 ఎన్నికల అనంతరం పంజాబ్‌లో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసిందెవరు?
1) సికిందర్ హయత్‌ఖాన్
2) ఎస్.వి. ఖర్గే 3) అల్లాభక్ష్
4) బి.జి.ఖేర్

5. 1717లో మొగల్ సామ్రాజ్యం నుంచి మొదటగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న రాజ్యమేది?
1) బెంగాల్ 2) ఔద్
3) దక్కన్‌లోని హైదరాబాద్
4) బీజాపూర్

6. వ్యక్తిగత సత్యాగ్రహోద్యమం కాలం నుంచి భారత వైస్రాయ్ ఎవరు?
1) లార్డ్ ఇర్విన్ 2) లార్డ్ వెల్లింగ్టన్
3) లార్డ్ వేవెల్ 4) లార్డ్ లిన్‌లిత్‌గో

7. 1912లో ఢిల్లీలో వైస్రాయ్ హార్డింజ్‌పై బాంబు వేసిందెవరు?
1) సూర్యసేన్ 2) రాస్‌బిహారీ బోస్
3) కృష్ణగోపాల్ కార్వే
4) బసంత్ బిస్వాస్

8. చిత్తరంజన్‌దాస్ స్థాపించిన పత్రిక ఏది?
1) నేషనల్ హెరాల్డ్
2) ఇండియన్ ఒపీనియన్
3) ఫార్వర్డ్ 4) యుగాంతర్

9. 1668లో సూరత్‌లో వ్యాపారం చేసుకోవడానికి ఔరంగజేబు నుంచి అనుమతి పొందిన వారెవరు?
1) కొరన్ 2) బుస్సీ
3) లెనాయిర్ 4) ఫ్రాన్సిస్ మార్టిన్

10. 'హిందూ రిఫార్మర్' పత్రిక స్థాపకుడు ఎవరు?
1) రాయసం వెంకటశివుడు
2) మన్నవ బుచ్చయ్య పంతులు
3) చిలకమర్తి లక్ష్మీనరసింహం
4) ఏనుగుల వీరాస్వామి

11. 'చంద్రహాస్' ఖడ్గం ఎవరిది?
1) టిప్పుసుల్తాన్ 2) శివాజీ
3) రాణా సంగ్రామసింగ్
4) బాలాజీ విశ్వనాథ్

12. 'మానవ సేవే మాధవసేవ' అని మొదటగా ప్రబోధించిన వారెవరు?
1) స్వామి వివేకానంద
2) రామకృష్ణ పరమహంస
3) దయానంద సరస్వతి
4) మదన్‌మోహన్ మాలవ్య

13. అంటరానితనం నిర్మూలనకు వైకోం ఉద్యమం ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?
1) కేరళ 2) బెంగాల్
3) పంజాబ్ 4) ఒడిశా

14. మూడో పానిపట్టు యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) 1758 2) 1759
3) 1760 4) 1761

15. 'అబ్రహం లింకన్ జీవిత చరిత్ర'ను తెలుగులో రాసిందెవరు?
1) గాడిచర్ల హరిసర్వోత్తమరావు
2) రావిచెట్టు రంగారావు
3) కొమర్రాజు వెంకటలక్ష్మణరావు
4) భాగ్యరెడ్డి వర్మ

16. 'జై జగత్' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఆచార్య వినోబాభావే
2) మొరార్జీ దేశాయ్ 3) సి.ఆర్. దాస్
4) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

17. 1924లో 'వస్త్ర సాంకేతిక పాఠశాల'ను స్థాపించిన వారెవరు?
1) అచ్యుత పట్వర్ధన్ 2) ఎన్.ఎం. జోషి
3) జమ్నాలాల్ బజాజ్
4) లాలా లజపతిరాయ్

18. శివాజీ ఏ ముస్లిం సన్యాసికి ఆశ్రమం కట్టించారు?
1) బాబా ఫరీదుద్దీన్
2) బాబా యాకుత్‌ఖతాని
3) మాలిక్ మహమ్మద్ జాయసి
4) షేక్ సలీం చిష్టి

19. 1898లో సర్ జేమ్స్‌లైల్ ఆధ్వర్యంలో దేని పరిశీలనకు కమిటీని నియమించారు?
1) పత్రికా విషయాల పరిశీలనకు
2) రైల్వేల అభివృద్ధి సూచనలకు
3) విశ్వవిద్యాలయాల అభివృద్ధి సూచనలకు
4) కరువు నివారణ చర్యలకు

20. లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధానిగా ఉన్న కాలంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్న రాష్ట్రం ఏది?
1) పంజాబ్ 2) కేరళ
3) తమిళనాడు 4) ఒడిశా

21. 'భారతదేశ వ్యాపారమే ప్రపంచ వ్యాపారం అనే విషయాన్ని గుర్తుపెట్టుకోండి' అని తన దేశస్థులను హెచ్చరించిన రష్యా పాలకుడెవరు?
1) పీటర్ ది గ్రేట్ 2) మొదటి నికోలస్
3) రెండో నికోలస్
4) మొదటి అలెగ్జాండర్

22. ఇండియన్ అసోసియేషన్ ప్రథమ సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) బొంబాయి 2) కలకత్తా
3) నాగపూర్ 4) లాహోర్

23. 'భారతీయ ఉక్కు పరిశ్రమ పిత' ఎవరు?
1) ఫిరోజ్‌షా మెహతా
2) జమ్‌షెడ్జీ టాటా
3) జి.డి. బిర్లా 4) సాహూ జైన్

24. 'నాకు స్వాతంత్ర్యం వెంటనే కావాలి.. కుదిరితే ఈ రాత్రే.. తెల్లవారే లోపల' అని గాంధీజీ ఏ సందర్భంలో అన్నారు?
1) సహాయ నిరాకరణోద్యమం
2) ఖిలాఫత్ ఉద్యమం
3) ఉప్పు సత్యాగ్రహం
4) క్విట్ ఇండియా ఉద్యమం

25. 'వార్లి' రైతు ఉద్యమం ఏ రాష్ట్రంలో జరిగింది?
1) పంజాబ్ 2) బెంగాల్
3) ఒడిశా 4) మహారాష్ట్ర

26. ద్విజాతి సిద్ధాంతాన్ని మహమ్మద్ అలీ జిన్నా ఏ సమావేశంలో ప్రతిపాదించాడు?
1) లాహోర్ 2) కరాచీ
3) ఢిల్లీ 4) ఢాకా

27. స్వతంత్ర భారతదేశంలో మొదటగా 'సేవక్-ఎ-హింద్' బిరుదు పొందినవారు?
1) సి. రాజగోపాలాచారి
2) వినోబాభావే
3) హబీబ్ రెహమాన్
4) కాశీనాథుని నాగేశ్వరావు

28. ఐఎన్‌సీ సమావేశాలకు ప్రభుత్వ ఉద్యోగులు హాజరుకాకూడదని బ్రిటిష్ ప్రభుత్వం ఏ సంవత్సరంలో ఆదేశించింది?
1) 1890 2) 1892
3) 1894 4) 1896

29. కలకత్తా విశ్వవిద్యాలయానికి తొలి భారతీయ వైస్ చాన్స్‌లర్ ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) అరవింద ఘోష్
3) గురుదాస్ బెనర్జీ
4) ఆనంద మోహన్‌బోస్

30. మహమ్మద్ అలీ జిన్నా తొలిసారి ముస్లిం లీగ్ అధ్యక్షుడిగా ఏ సంవత్సరంలో ఎన్నికయ్యాడు?
1) 1913 2) 1914
3) 1915 4) 1916

31. 'యాన్ ఓల్డ్ మ్యాన్ హోప్' అనే కరపత్రాన్ని ముద్రించిన వారెవరు?
1) ఎ.ఒ. హ్యూమ్
2) దాదాభాయ్ నౌరోజీ
3) అరవింద ఘోష్
4) తేజ్‌బహదూర్ సప్రూ

32. రాయల్ ఇండియన్ నేవి (ఆర్ఐఎన్) తిరుగుబాటు కాలం నాటి భారత వైస్రాయ్ ఎవరు?
1) లార్డ్ ఇర్విన్ 2) లార్డ్ లిన్‌లిత్‌గో
3) లార్డ్ వేవెల్
4) లార్డ్ మౌంట్‌బాటెన్

33. కింది వాటిలో చివరగా జరిగిన సంఘటన ఏది?
1) గుంటూరు సర్కార్‌ను బ్రిటిషర్లు పొందడం
2) సెయింట్ జార్జికోట మద్రాస్‌లో నిర్మాణం
3) హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ స్థాపన
4) ఐఎన్ఏ స్థాపన

34. 1957లో కశ్మీర్ సమస్య పరిష్కారానికి యూఎన్ఓ నియమించిన కమిటీ ఏది?
1) సర్‌ఓవెన్ డిక్సన్ కమిటీ
2) డాక్టర్ ఫ్రాంక్‌గ్రహం కమిటీ
3) మెకార్థర్ కమిషన్ 4) జారింగ్ కమిషన్

35. ప్రభుత్వ ఉద్యోగార్థులు ఇంగ్లిష్ భాషలో ప్రావీణ్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని బ్రిటిష్ ప్రభుత్వం ఏ సంవత్సరం నుంచి నిర్దేశించింది?
1) 1844 2) 1848
3) 1853 4) 1856

36. 'సముద్రపు రాణి' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) పోర్చుగల్ 2) జర్మనీ
3) ఇంగ్లండ్ 4) డెన్మార్క్

37. భారతదేశంలో మొదటి ప్రజా విజయంగా దేన్ని భావిస్తారు?
1) 1937లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటం
2) 1930 జనవరి 26న తొలి స్వాతంత్ర్య వేడుకలు చేసుకోవడం
3) భారత జాతీయ కాంగ్రెస్ 1885లో స్థాపించడం
4) బెంగాల్ రాష్ట్రాన్ని ఏకం చేయడం

38. స్వతంత్ర భారతదేశ తొలి విదేశాంగ శాఖ కార్యదర్శి ఎవరు?
1) కె.ఎం. మున్షి 2) వి.పి. మీనన్
3) జి.వి. మౌలాంకర్
4) జె.ఎన్. చౌదరి

39. ఫ్రాన్సిస్‌మార్టిన్ అనే ఫ్రెంచ్ గవర్నర్ పాండిచ్చేరిని ఏ సంవత్సరంలో నిర్మించాడు?
1) 1674 2) 1680
3) 1682 4) 1684

40. కింది వాటిలో మొదట జరిగిన సంఘటన?
1) ఎ.ఒ. హ్యూమ్ మరణం
2) గాంధీజీ 'డూ ఆర్ డై' నినాదం
3) తిలక్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలు ప్రారంభం
4) రామకృష్ణ మిషన్ స్థాపన

41. భారత స్వాతంత్ర్యం కోసం విప్లవోద్యమంలో పాల్గొన్న ఏకైక స్వదేశీ రాజు?
1) మార్తాండ వర్మ
2) రాజమహేంద్ర ప్రతాప్
3) ఖాన్ బహదూర్ ఖాన్
4) ఛత్రపతి సాహూ

42. పార్సీల వివాహ, విడాకుల చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఏ సంవత్సరంలో చేసింది?
1) 1875 2) 1870
3) 1865 4) 1864

43. 'జన్మభూమి' పత్రిక స్థాపకుడు ఎవరు?
1) న్యాపతి సుబ్బారావు
2) స్వామి రామానందతీర్థ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) కాశీనాథుని నాగేశ్వరరావు

44. కలకత్తా హైకోర్టుకు ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులైన మొదటి భారతీయుడెవరు?
1) విఠల్‌భాయ్ పటేల్
2) బిపిన్ చంద్రపాల్
3) డబ్ల్యు.సి. బెనర్జీ
4) లాల్ మోహన్ ఘోష్

45. కేంద్ర అసెంబ్లీ సభ్యుడిగా 26ఏళ్లు కొనసాగి 'ఫాదర్ ఆఫ్ అసెంబ్లీ'గా గుర్తింపు పొందిన భారతీయుడెవరు?
1) విఠల్‌భాయ్ పటేల్
2) ఎం.ఆర్. జయకర్
3) నారాయణ్ మల్హర్ జోషి
4) లాలా లజపతిరాయ్

46. కింది వాటిలో సరైన జత ఏది?
1) చలో ఢిల్లీ – నేతాజీబోస్
2) సిరిసిరి మువ్వ శతకం– శ్రీశ్రీ
3) ఇల్బర్ట్ బిల్ – లార్డ్ రిప్పన్
4) పైవన్నీ సరైనవే

47. 'కాంగ్రెస్ షో బాయ్' అని మహమ్మద్ అలీ జిన్నా ఎవరిని వర్ణించాడు?
1) మౌలానా అబుల్ కలాం ఆజాద్
2) డాక్టర్ అన్సారీ 3) సికిందర్ భక్త్
4) అమీర్ హబీబుల్లాఖాన్

48. 'భారతదేశ వజ్రం' అని ఎవరిని పిలిచేవారు?
1) భగత్‌సింగ్ 2) మహాత్మాగాంధీ
3) నేతాజీ బోస్
4) బాలగంగాధర తిలక్

49. ట్రావెన్‌కోర్ సంస్థానంలో కుల ప్రసక్తి లేకుండా హిందువులకు దేవాలయ ప్రవేశం ఎప్పటి నుంచి కల్పించారు?
1) 1934 2) 1936
3) 1938 4) 1942

50. 'రాజకీయ స్వేచ్ఛ జాతికి ప్రాణవాయువు వంటిది' అని అన్నదెవరు?
1) బాలగంగాధర తిలక్
2) అరవింద ఘోష్ 3) బిపిన్ చంద్రపాల్
4) లాలా లజపతిరాయ్

51. భారత్‌లో బానిసత్వాన్ని నిషేధిస్తున్నట్లు ఎలెన్ బరో ఏ సంవత్సరంలో ప్రకటించాడు?
1) 1843 2) 1840
3) 1838 4) 1835

52. స్వతంత్ర భారతదేశంలో నెహ్రూ మంత్రివర్గంలో బాబూ జగ్జీవన్‌రామ్ ఏ శాఖను నిర్వహించారు?
1) రక్షణ 2) న్యాయ
3) వాణిజ్య 4) కార్మిక

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 1 | 3) 4 | 4) 1 | 5) 1 |
| 6) 4 | 7) 2 | 8) 3 | 9) 1 | 10) 2 |
| 11) 2 | 12) 2 | 13) 1 | 14) 4 | 15) 1 |
| 16) 1 | 17) 2 | 18) 2 | 19) 4 | 20) 3 |
| 21) 1 | 22) 2 | 23) 2 | 24) 4 | 25) 4 |
| 26) 1 | 27) 3 | 28) 1 | 29) 3 | 30) 4 |
| 31) 1 | 32) 3 | 33) 4 | 34) 4 | 35) 1 |
| 36) 3 | 37) 4 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 2 | 42) 3 | 43) 3 | 44) 3 | 45) 3 |
| 46) 4 | 47) 1 | 48) 4 | 49) 2 | 50) 2 |
| 51) 1 | 52) 4 | | | |